క్లుప్తంగా

పోలీసు కేసులు ఎత్తివేయాలి

చిట్యాల: ఎస్సీ వర్గీకరణ కోసం చేసిన పోరాటంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ కార్యకర్తలపై నమోదు చేసిన పోలీస్ కేసులను వెంటనే ఎత్తివేయాలని ఎంఎస్ఎఫ్(మాదిగ స్టూడెంట్ పోరాట సమితి) జాతీయ మాజీ ప్రధానకార్యదర్శి చేకూరి గణేశ్ మాదిగ ఆదివారం ఒక ప్రకటనలో సీఎం రేవంత్‌రెడ్డిని కోరారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో నమోదైన కేసులను ఎత్తివేసేందుకు సీఎం తీసుకున్న నిర్ణయం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా ఎస్సీ వర్గకరణ ఉద్యమంలో నమోదైన కేసులను ఎత్తివేసేందుకు సీఎం సానుకూల నిర్ణయం తీసుకోవాలన్నారు.

సీఆర్‌పీల కమిటీ ఎన్నిక

నల్లగొండ టౌన్: సమగ్ర శిక్ష క్లస్టర్ రిసోర్స్ పర్సన్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ సమావేశం ఆదివారం హైదరాబాద్‌లో జరిగింది. ఈ సందర్భంగా నల్లగొండ జిల్లాకు చెందిన మామిడి సైదయ్యను రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నుకున్నారు.

కోశాధికారిగా మహేందర్



కేతేపల్లి: సమగ్రశిక్ష క్లస్టర్ రిసోర్స్ పర్సన్ అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారిగా కేతేపల్లి మండలంలోని తుంగతుర్తి గ్రామానికి చెందిన కంచర్ల మహేందర్ ఎన్నికయ్యారు. సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు దుండిగల్ యాదగిరి అధ్యక్షతన ఆదివారం హైదరాబాద్‌లో నిర్వహించిన సమావేశంలో మహేందర్‌ని ఎన్నుకున్నారు. మహేందర్ ప్రస్తుతం కేతేపల్లి మండలంలోని చెర్కుపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాల క్లస్టర్ రిసోర్స్ పర్సన్‌గా విధులు నిర్వహిస్తున్నారు.

ప్రమాదవశాత్తు ఇల్లు దగ్ధం

మునుగోడు: మండల కేంద్రంలో ప్రమాదవశాత్తు ఓ ఇల్లు పూర్తిగా దగ్ధమైన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. గ్రామస్తులు, బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మునుగోడులోని జిట్టగోని మారయ్యకు చెందిన ఇంటిలో ఎవరూ లేని సమయంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. గమనించిన చుట్టుపక్కలవారు మంటలు ఆర్పేందుకు ప్రయత్నించగా అందులో గ్యాస్ సిలిండర్, విద్యుత్ వైర్లు ఉండడంతో భయపడ్డారు. దీంతో ఆ ఇంట్లో ఉన్న రూ. లక్షా 50వేల నగదు, 8 తులాల బంగారం, 60 తులాల వెండితోపాటు సామగ్రి పూర్తిగా కాలి బూడిదయింది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం జరిగి ఉంటుందని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

నిత్యావసర సరుకులు అందజేత

చండూరు : ఇటీవల మృతి చెందిన తిరందాసు రామచంద్రం, జోగు సరోజన కుటుంబాలకు చండూరు పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం 150 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో చండూరు పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు గుర్రం భిక్షమయ్య, ఉపాధ్యక్షుడు పున్న ధర్మేంద్ర, కార్యదర్శి గంజి శ్రీనివాసులు, కార్యవర్గ సభ్యులు కర్నాటి శ్రీనివాసులు, రావిరాల శ్రీను, కోమటి ఓంకారం, వెంకటేశం, రావిరాల ఓంకారం, చెరిపెల్లి రమేష్ రాపోలు, సత్తయ్య, చెరిపెల్లి అంజయ్య, గంజి వెంకటేశం, ఏలే సూరయ్య, ఉభయ దేవాలయ ట్రస్ట్ చైర్మన్ కోమటి వీరేశం తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య సామరయోధుడు లింగారెడ్డి మృతి



కనగల్: మండల పరిధిలోని బుడుమర్లపల్లి గ్రామానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు కోయ లింగారెడ్డి ఆదివారం ఉదయం గుండెపోటుతో మరణించాడు. లింగారెడ్డి మృతదేహాన్ని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, హాషం సందర్శించి పార్టీ జెండా కప్పి సంతాపం వ్యక్తం చేశారు. లింగారెడ్డికి ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

దర్వేశిపురం ఆలయం వద్ద భక్తుల సందడి



పుష్పాలతో అమ్మవారి అలంకరణ

కనగల్: భక్తుల పాలిట కొంగు బంగారంగా విరాజిల్లుతున్న దర్వేశిపురం(పర్వతగిరి) శ్రీ రేణుకా ఎల్ల మ్మ ఆలయానికి ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు. కుంకుమార్చన, అభిషేకాలను భక్తులు నిర్వహించారు. మహిళా భక్తులు బోనాలతో వచ్చి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. రేణుకా ఎల్లమ్మ అమ్మవారి అలంకరణ భక్తులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ అల్లుబెల్లి నర్సింహారెడ్డి, ఈఓ జల్లేపల్లి జయరామయ్య, అర్చకులు మల్లాచారి, శ్రవణాచారి, దామోదర్, మహేష్ సిబ్బంది చంద్రయ్య, లింగయ్య, నాగరాజు, ఉపేందర్‌రెడ్డి, లింగస్వామి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఇష్టారాజ్యంగా రోడ్ల నిర్మాణం !

- నల్లగొండ పట్టణంలో ఎగుడు దిగుడుగా కాలనీలకు వెళ్లే రోడ్లు
- వాహనదారులకు తప్పని తిప్పలు

నల్లగొండ టూటౌన్ : నీలగిరి పట్టణంలో ప్రధాన రహదారుల నుంచి కాలనీల్లోకి వెళ్లే రోడ్లు ప్రమాదకరంగా మారాయి. పట్టణంలో చేపట్టిన రహదారుల విస్తరణ సందర్భంగా రోడ్డు ఎత్తు పెంచారు. కానీ ప్రధాన రహదారి నుంచి కాలనీలకు వెళ్లే చోట రోడ్లను సక్రమంగా నిర్మించలేదు. రోడ్డు ఎత్తుగా ఉండడంతో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ప్రధాన రోడ్డు ఎక్కే సమయంలో ర్యాంప్ లాగా ఉండడంతో ద్విచక్ర వాహనదారులు బ్రేక్‌లు వేసి ఆపే అవకాశం లేక వెనుకకు వెళ్తుండడంతో కిందపడిపోతున్నారు.

సమాంతరంగా నిర్మాణం చేపట్టాల్సి ఉన్నా..

కాలనీల్లోకి వెళ్లే రోడ్లకు సమాంతరంగా ప్రధాన



డీవీకే రోడ్డు చైతన్యపురి కాలనీ వద్ద దిగుడుగా ఉన్న రోడ్డు

రోడ్డు విస్తరణ చేపట్టాల్సి ఉన్నా సంబంధిత కాంట్రాక్టర్లు పట్టించుకోకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరించారనే విమర్శలు ఉన్నాయి. ప్రధాన రహదారికి దిగువన ఉన్న కాలనీ రోడ్ల వద్ద కొంత దూరం కొత్తగా రోడ్డు వేసి వాహనదారులకు ఇబ్బందులు లేకుండా చేయాల్సి ఉంటుంది. కానీ కొన్ని చోట్ల ప్రధాన రహదారికి ఎక్కువ లోతుగా ఉన్నా పట్టించుకోలేదు. ఇలాంటి చోట వాహనం ఆగే పరిస్థితి లేక వెనుకకు వెళుతోంది. కాలనీ రోడ్ల వద్ద జరుగుతున్న ప్రమాదాలను పలువురు కౌన్సిలర్లు పాలకవర్గ సమావేశంలో లేవనెత్తారు. రోడ్లు వేస్తామని సమావేశంలో చెప్పినప్పటికీ నేటి వరకు వేయలేదు. ముఖ్యంగా డీవీకే రోడ్డులోని సిద్ధార్థ కాలనీ, అబ్బాసియా కాలనీ, చైతన్యపురి, కనకదుర్గ కాలనీ, నీలగిరి కాలనీ తదితర ప్రాంతాల్లో ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయి. వాహనం ఆపితే వెనుకకు పోయి కింద పడడం, ముందుకు పోతే ప్రధాన రహదారి నుంచి వెళ్లే వాహనాలు తగిలి ప్రమాదాల బారిన పడుతున్నారు. ఈ ప్రాంతాల్లోనే ప్రైవేట్ పాఠశాలలు ఎక్కువగా ఉండడంతో ఉదయం, సాయంత్రం వేళ అత్యంత రద్దీ ఉంటుంది. సంబంధిత అధికారులు ఇకనైనా స్పందించి ఆయా ప్రాంతాల్లో దిగువ వరకు రోడ్డు నిర్మాణం చేపట్టి ప్రమాదాలను అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు.



కనకదుర్గ కాలనీ వద్ద ప్రమాదకరంగా ఉన్న రోడ్డు



చిన్న చర్చి రోడ్డు వద్ద ..



సిద్ధార్థ కాలనీలోకి వెళ్లే రోడ్డు..

మంత్రి కోమటిరెడ్డికి శుభాకాంక్షల వెల్లువ



శుభాకాంక్షలు తెలుపుతున్న రాజుపేట గ్రామస్తులు



నల్లగొండ టౌన్: మంత్రి కోమటిరెడ్డికి శుభాకాంక్షలు చెబుతున్న టీఎన్‌జీఓ నాయకులు

నల్లగొండ: రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని ఆదివారం సచివాలయంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, కౌన్సిలర్లు కలిసి పూల బొకేలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. వారి వెంట స్థానిక కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

నల్లగొండ టౌన్ : మంత్రిగా సచివాలయంలో బాధ్యతలు చేపట్టిన కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని టీఎన్‌జీఓ జిల్లా నాయకులు కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు సక్రమంగా అమలు చేసే బాధ్యత ఉద్యోగులదే అన్నారు. ఉద్యోగుల సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌జీఓ జిల్లా అధ్యక్షుడు మంత్రవాది శ్రవన్‌కుమార్, జిల్లా కార్యదర్శి కంచనపల్లి కిరణ్‌కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు చేపూరి నర్సింహాచారి, నాగిళ్ల మురళి, కె.దయాకర్‌రావు, మేడి జయరావు, జే.శేఖర్‌రెడ్డి, డీబరాజు, వి.భాస్కర్, ఆకునూరి లక్ష్మయ్య, పి.వెంకట్‌రెడ్డి, కత్తుల మనోజ్, సైదులునాయక్, ప్రదీప్ పాల్గొన్నారు.

రామగిరి(నల్లగొండ): రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని తిప్పర్తి మండలం రాజుపేట గ్రామస్తులు ఆదివారం హైదరాబాద్‌లో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకంక్షలు తెలిపారు. ఈ



పుష్పగుచ్ఛం అందిస్తున్న ఎస్పీ అపూర్వరావు

కార్యక్రమంలో ఎంపీటీసీ బత్తిని మట్టయ్య, పల్లపు వెంకన్న, వాడల వెంకన్న, పీఏసీఎస్ డైరెక్టర్ బ్రహ్మాచారి, బత్తిని శంకర్, దాసరి వెంకన్న, వల్లి విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే వీరేశం

నకిరేకల్ : రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని ఆదివారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట స్థానిక నాయకులు ఉన్నారు.

మంత్రి కోమటిరెడ్డిని కలిసిన జెడ్పీటీసీ రణీల

శాలిగౌరారం: మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని శాలిగౌరారం జెడ్పీటీసీ ఎర్ర రణీల ఆదివారం హైదరాబాద్‌లో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆమె వెంట చిత్తలూరు సర్పంచ్ మామిడికాయల జయమ్మ తదితరులు ఉన్నారు.

ఆంజనేయస్వామికి గద బహూకరణ



పూజలు చేస్తున్న బండి శేఖర్ కుటుంబ సభ్యులు

మర్రిగూడ : మండలంలోని కొండూరు గ్రామంలో గల శ్రీఆంజనేయస్వామి ఆలయంలో ఆదివారం స్వామివారికి అభిషేకం, గణపతిపూజ, నవగ్రహ పూజ, హోమం నిర్వహించారు. అనంతరం గ్రామానికి చెందిన బండి సత్తమ్మ-జహంగీర్ కుమారుడు బండి శేఖర్ స్వామివారికి మకర తోరణం, గద, దీప స్తంభాలు, రాగి బిందెలు బహూకరించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుంభం నర్సమ్మమాధవరెడ్డి, బడేటి జంగయ్య, దండుగుల కృష్ణ, వల్లపు సైదులు పాల్గొన్నారు.

గుమ్ముల మోహన్‌రెడ్డికి ఘన సన్మానం

నల్లగొండ: కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మంత్రి పదవి చేపట్టిన సందర్భంగా నల్లగొండ పట్టణంలోని 3వ వార్డు పాతపల్లెకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆదివారం నల్లగొండలోని కోమటిరెడ్డి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



మోహన్‌రెడ్డిని సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఉద్యమకారులకు సముచిత స్థానం

చిట్యాల: కాంగ్రెస్ పాలనలో తెలంగాణ మలిదశ ఉద్యమకారులకు సముచిత స్థానం లభించనుందని చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, ఉద్యమకారుడు కాటం వెంకటేశం అన్నారు. చిట్యాలలో ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇప్పటికే సీఎం రేవంత్‌రెడ్డి ఉద్యమకారులపై కేసుల ఎత్తివేతకు ఆదేశాలు జారీ చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ఉద్యమకారులకు 250 గజాల స్థలంతోపాటు ప్రతి నెల ఆర్థిక భరోసా ఇవ్వనుందని అన్నారు. ఈ సమావేశంలో ఉద్యమకారులు కోనేటి యాదగిరి, జక్కల మల్లేష్, కొండకింది వెంకట్‌రెడ్డి, గోలి మహేష్, సాగర్ల నరేష్, గోపగోని నర్సింహ, కూరాకుల సురేష్, అర్రూరి పాండు, చిరగోని గణేశ్, మంకాల శ్రీను, మెట్టు అశోక్, మెట్టు నర్సింహ, మామిడి స్వామి, ఆవుల సత్యనారాయణ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కాటం వెంకటేశం

రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి

మర్రిగూడ: మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవి ఇచ్చి మునుగోడు అభివృద్ధికి తోడ్పడాలని ఫ్లోరోసిస్ విముక్తి పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ కంచుకట్ల సుభాష్ అన్నారు. ఆదివారం గట్టుప్పల్ మండలం నామాపురం గ్రామానికి చెందిన పలువురితో కలిసి చెర్వుగట్టులోని శ్రీ జడల రామలింగేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడుతోపాటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఆనందదాయకమన్నారు. ఉపసర్పంచ్ సురిగి అంబికయాదయ్యగౌడ్, మహేశ్వరం వెంకటాచారి, మారోజు వెంకాచారి, స్వామి పాల్గొన్నారు.

మొక్కులు చెల్లించుకున్న యాదవులు

కేతేపల్లి: నకిరేకల్ ఎమ్మెల్యేగా వేముల వీరేశంతోపాటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కేతేపల్లిలోని సొడమ్మ ఆలయం వద్ద కాంగ్రెస్ పార్టీకి చెందిన యాదవులు ప్రత్యేక పూజలు చేశారు. టెంకాయలు కొట్టి, యాటలను బలిచ్చి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ జటంగి లక్ష్మమ్మ వెంకటనర్సయ్యయాదవ్, సర్పంచ్ జటంగి ముత్తమ్మ, బయ్య ముత్తయ్య, జటంగి సైదులు, జటంగి మల్ల య్య తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌కు ఘన నివాళి

కేతేపల్లి: మండలంలోని కొర్లపహాడ్ మాజీ సర్పంచ్ బయ్య భిక్షమయ్యయాదవ్(57) అనారోగ్యంతో శనివారం రాత్రి మృతి చెందారు. ఈయన 2001 నుంచి 2006 వరకు సర్పంచ్‌గా పదవిలో కొనసాగారు. భిక్షమయ్యకు భార్య, కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఆదివారం భిక్షమయ్య మృతదేహాన్ని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం, డైద రవీందర్, సర్పంచ్ ఎడ్ల పార్వతమ్మ, ఎంపీటీసీ ఎడ్ల సంధ్యప్రవీణ్‌లు సందర్శించి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించిన రూ.50 వేల ఆర్థిక సహాయం అందజేశారు. భిక్షమయ్య అంతిమ యాత్రలో పాల్గొన్నారు. నివాళులర్పించిన వారిలో మాజీ ఎంపీపీ గుత్త మంజులమాధవరెడ్డి, రమేష్, చిలుకూరి అంజయ్య, నాగయ్య, బొల్లెపల్లి అంజయ్య, బి.ఉపేందర్‌రెడ్డి, జానకిరాములు, ఎండీ.యూసుఫ్ ఉన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



శాలిగౌరారం : నాటి ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు



మర్రిగూడ : సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

శాలిగౌరారం: మండలకేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో 1995–96 విద్యా సంవత్సరంలో ఎస్సెస్సీ చదివిన విద్యార్థులు ఆదివారం మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా నాడు విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులు సుధాకర్‌రెడ్డి, ఏక్బాల్, యుగంధరాచారి, శ్రీనివాసరావులను ఘనంగా సన్మానించారు.

మర్రిగూడ మండల కేంద్రంలో..

మర్రిగూడ: మండల కేంద్రంలోని హైస్కూల్‌లో 1986–87 విద్యా సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు ఆదివారం పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహిచుకున్నారు. ఈకార్యక్రమంలో రవి, శేఖర్, శ్రీకాంత్, మాధవి, మాలతి, శ్రవణ్, భాస్కర్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

సోమప్ప ఆలయానికి పాదయాత్ర

మిర్యాలగూడ : కార్తీకమాస త్రయోదశిని పురస్కరించుకొని ఆదివారం మిర్యాలగూడ పట్టణానికి చెందిన దత్తాత్రేయ భక్త బృందం సోమప్ప దేవాలయానికి పాదయాత్ర చేపట్టారు. పట్టణంలోని గణేష్‌మార్కెట్ వినాయక దేవాలయం నుంచి సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలంలోని సోమారం గ్రామంలో కొలువైన ఉన్న సోమప్ప శివాలయం వరకు 15కిలోమీటర్ల పాదయాత్ర చేశారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం

చండూరు : మున్సిపల్ కేంద్రానికి చెందిన బోడ వెంకటేశం (55) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. బాధిత కుటుంబానికి ఆదివారం గౌడ కుటుంబ సభ్యుల సహకారంతో రూ.30 వేల నగదు, 50 కిలోల బియ్యం చండూర్ గౌడ సంఘం ఆధ్వర్యంలో సంఘం అధ్యక్షుడు భీమనపల్లి శేఖర్ ఆధ్వర్యంలో అందజేశారు. కార్యక్రమంలో గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి మోగుదాల శేఖర్‌గౌడ్, బొమ్మగాని కృష్ణయ్య, బోడ వెంకటేశం, బోడ భిక్షమయ్య, మొగుదాల చిన్న దశరథ, అనంతుల అశోక్, పందుల సత్యం, పందుల వెంకన్న, పాలకూరి శీను, చనగాని కిరణ్, బొమ్మగాని కిరణ్, చనగాని శేఖర్, మారగోని ఆంజనేయులు, బోడ శ్రీధర్, బొల్లపల్లి శీను, బోడ లింగస్వామి, బోడ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

కనగల్: మండల పరిధిలోని రేగట్టె గ్రామానికి చెందిన జిల్లా శ్రీనాథ్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. శ్రీనాథ్ నిరుపేద కుటుంబానికి చెందినవాడు కావడంతో అతడి స్నేహితులు ఆదివారం టెంపుల్ టీం ఆధ్వర్యంలో రూ.21800 అందజేసి మానవత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



కనగల్ : సహాయం అందజేస్తున్న స్నేహితులు



చండూరు : ఆర్థికసాయం అందజేస్తున్న గౌడ సంఘం నాయకులు

పేదల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

- మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

మునుగోడు: రాష్ట్రంలోని పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. ఆరోగ్యశ్రీ, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత రవాణా పథకాలను ఆదివారం ఆయన మునుగోడులో ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ రూ.10 లక్షల వరకు పేద కుటుంబాలకు చెందిన ప్రతిఒక్కరూ కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఉచిత వైద్యం పొందవచ్చన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు తమ విధుల పట్ల చిత్తశుద్ధితో పనిచేసి అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్ రెడ్డి, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ వేణుగోపాల్‌రెడ్డి, డాక్టర్ కె. కళ్యాణ్ చక్రవర్తి, ఎంపీపీలు కర్నాటి స్వామి, తాడూరి వెంకట్‌రెడ్డి, ఎంపీపీ గుత్తా ఉమా, డీసీసీబీ డైరెక్టర్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, నాంపల్లి జెడ్పీటీసీ ఎలుగోటి వెంకటేశ్వర్ రెడ్డి, వైఎస్ ఎంపీపీ అనంత వీణలింగస్వామి, ఎంపీడీఓ భాస్కర్‌గౌడ్, డిప్యూటీ తహసీల్దార్ నరేష్, వైద్యాధికారులు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

బెల్టు దుకాణాలు మూసివేయిస్తా

గ్రామాల్లో కొనసాగుతున్న బెల్టు దుకాణాలను త్వరలో పూర్తిగా మూసివేయిస్తానని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యేగా పదవీ బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆదివారం ఆయన మొదటిసారి మునుగోడుకు వచ్చారు. ఈ సందర్భంగా క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. చర్లగూడెం, కిష్టరాయినిపల్లి, బి.వెల్లాంల ఉదయ సముద్రం పనులు పూర్తిచేయించి నియోజకవర్గానికి సాగు నీరు అందిస్తానన్నారు. అనంతరం రాజగోపాల్‌రెడ్డిని కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, నాంపల్లి జెడ్పీటీసీ ఎలుగోటి వెంకటేశ్వర్‌రెడ్డి, పున్న కైలాస్ నేత, నారాయణపురం ఎంపీపీ గుత్తా ఉమా, పోలగోని సత్యంగౌడ్, వేమిరెడ్డి జితేందర్ రెడ్డి, పాల్వాయి రాంరెడ్డి, చెన్నారెడ్డి, నన్నూరి విష్ణువర్ధన్ రెడ్డి, జాల వెంకన్నయాదవ్, భీమనపల్లి సైదులు, పాల్వాయి జితేందర్ రెడ్డి, మేకల ప్రమోద్‌రెడ్డి, పందుల భాస్కర్, బీసం విజయ్, సాగర్ల లింగస్వామి, బెల్లి పూర్ణ తదితరులు పాల్గొన్నారు.



మునుగోడు : ఆరోగ్యశ్రీ పోస్టర్‌ను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి



మునుగోడు : మహిళలతో కలిసి బస్సులో ప్రయాణిస్తున్న రాజగోపాల్ రెడ్డి



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న పున్న కైలాస్‌నేత

ఎమ్మెల్యేకు సన్మానం

మర్రిగూడ: రాజగోపాల్‌రెడ్డిని మర్రిగూడ మండల కాంగ్రెస్ నాయకులు మునుగోడులో కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. మర్రిగూడ మాజీ ఎంపీటీసీ వెంకటంపేట బాలయ్య, చంద్రయ్య, అంజమ్మ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా లక్ష్మీనర్సింహస్వామి కల్యాణం

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని రాచకొండలోని ప్రాచీన లక్ష్మీనర్సింహ స్వామి దేవాలయంలో ఆదివారం రాచప్ప సమితి ఆధ్వర్యంలో స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. అంతకముందు ఆలయంలో అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేసి అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుత్తా ఉమాదేవి, ప్రేమ్ చందర్ రెడ్డి, పద్మశ్రీ అవార్డు గ్రహీత గజం గోవర్ధన్, రాచప్ప సమితి అధ్యక్షుడు బద్దుల కృష్ణకుమార్, ప్రధాన కార్యదర్శి సూరపల్లి వెంకటేశం, కడారి అంజిరెడ్డి, నిమ్మల నగేష్, శ్రీదేవి, శ్రీకాంత్, సాయి , కిషోర్, భాస్కర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

గాయత్రి యజ్ఞం

చౌటుప్పల్ : మండల పరిధిలోని ఎస్.లింగోటం గ్రామంలో సర్వేజన సుఖినోభవంతు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం గాయత్రి యజ్ఞం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ సోమ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు సోమ జనార్ధన్‌రెడ్డి, సింగిల్‌విండో వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్యగౌడ్, యోగా గురువులు పాలకూర్ల పాండు, కరుణాకర్, గ్రామస్తులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



చౌటుప్పల్ : యజ్ఞంలో పాల్గొన్న ఫౌండేషన్ సభ్యులు , గ్రామస్తులు

అయ్యప్ప ఆలయంలో దీపోత్సవం

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని శ్రీసత్యదేవ సహిత అయ్యప్పస్వామి దేవాలయంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం కోటి వత్తులు వెలిగించే కార్యక్రమాన్ని నిర్వహించారు. వెన్‌రెడ్డి సంధ్య, ఉజ్జిని మంజుల, బొబ్బిళ్ల సంధ్యారాణి, వీసం నిర్మల, నలమల్ల కృష్ణవేణి, రజిత, లక్ష్మి, కీర్తన, శారద, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

మిర్యాలగూడటౌన్ : ఐదు రోజుల క్రితం కురిసిన తుపాన్ కారణంగా 220 కేవీ నుంచి వస్తున్న 33కేవీ విద్యుత్ లైన్ బ్రేక్ డౌన్ అయింది. ఆదివారం అధికారులు మరమ్మతులు చేపట్టడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. ట్రాన్స్‌కో డీఈ ఐతగాని వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు మిర్యాలగూడ టౌన్, మిర్యాలగూడ రూరల్ ఏడీఈలు కొడిరెక్క రవికుమార్, రవీందర్‌రెడ్డిల పర్యవేక్షణలో మిర్యాలగూడ మండలం టిక్యాతండా వద్ద గల 220 కేవీలో మరమ్మతులు చేపట్టారు. అదే విధంగా షార్ట్‌సర్క్యూట్ అయిన 33కేవీ లైన్లు మరమ్మతులు చేపట్టారు. దీంతో మిర్యాలగూడ, త్రిపురారం, అడవిదేవులపల్లి, దామరచర్ల, వేములపల్లి మండలాల్లో విద్యుత్ సరఫరా నిలుపుదల చేశారు. మరమ్మతులు అయినా తరువాత విద్యుత్‌ను సరఫరా చేశారు.